## 97. సూరహ్ అల్-ఖద్ర్

سُورَةُ القَدْرِ

అల్-ఖద్ర్: ఘనత, The Decree, Destiny, ఆదేశం, శాసనం, తీర్పు, భగవత్సంకల్పం, విధి, అదృష్టం, పర్యవసానం. ఈ సూరహ్ మొదటి మక్కా సూరహ్‌లలోనిది. దీనిపేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇందులో 5 ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

**1**. నిశ్చయంగా, మేము దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) ఘనతగల ఆ రాత్రి[1] (అల్-ఖద్ర్)లో అవతరింపజేశాము.[2]

اِنَّآ اَنْزَلْنٰهُ فِيْ لَيْلَةِ الْقَدْرِ ۝١

**2**. మరియు ఆ ఘనతగల రాత్రి అంటే ఏమిటో నీకేంతెలుసు?

وَمَآ اَدْرٰىكَ مَا لَيْلَةُ الْقَدْرِ ۝٢

**3**. ఆ ఘనతగల రాత్రి వేయినెలల కంటే శ్రేష్ఠమైనది.[3]

لَيْلَةُ الْقَدْرِ ۙ خَيْرٌ مِّنْ اَلْفِ شَهْرٍ ۝٣

**4**. ఆ రాత్రిలో దేవదూతలు మరియు ఆత్మ (జిబ్రీల్),[4] తమ ప్రభువు అనుమతితో, ప్రతి (వ్యవహారానికి సంబంధించిన) ఆజ్ఞలు తీసుకుని దిగివస్తారు.

تَنَزَّلُ الْمَلٰٓئِكَةُ وَالرُّوْحُ فِيْهَا بِاِذْنِ رَبِّهِمْ ۚ مِنْ كُلِّ اَمْرٍ ۝٤

**5**. ఆ రాత్రిలో తెల్లవారే వరకు శాంతి వర్ధిల్లుతుంది.

سَلٰمٌ ۛ هِيَ حَتّٰى مَطْلَعِ الْفَجْرِ ۝٥

---

**1**. ఈ రాత్రి రమ'దాన్ నెలలోని చివరి 10 రోజుల బేసీ రాత్రులలో ఒకటని, చాలా 'హదీస్'లు ఉన్నాయి. ఈ రాత్రిలో పూర్తి సంవత్సరపు తీర్మానాలు తీసుకోబడతాయి. ఈ రాత్రిలో చాలా మంది దైవదూత('అలైహిమ్ స.)లు దిగుతారు. చూడండి, 2:185.

**2**. ఏడవ ఆకాశంపైన ఉండే లౌ'హె-మ'హ్ఫూ''జ్ నుండి మొదటి ఆకాశంలో ఉండే బైతుల్ 'ఇ'జ్జహ్‌లో దివ్యఖుర్ఆన్ ఈ ఖద్ర్ రాత్రిలో అవతరింపజేయబడింది. (ఇబ్నె-కసీ'ర్).

**3**. ఈ రాత్రిలో చేసే ఆరాధన విలువ, వేయి నెలల ఆరాధన కంటే ఎక్కువ. అంటే 83 సంవత్సరాలు మరియు 4 నెలలు.

**4**. అర్-రూ'హు: ఖుర్ఆన్ అవతరణా క్రమంలో ఇక్కడ మొదటి సారి వచ్చింది. చూడండి, 19:17, మరియు 78:38. అర్-రూ'హు ఈ మూడు చోట్లలో జిబ్రీల్ ('అ.స.) కొరకు వాడబడింది. ఇంకా చూడండి, 19:17 వ్యాఖ్యానం 3.